# రీజనింగ్ అండ్ మెంటల్ ఎబిలిటీ

## ప్రవచనాలు – తీర్మానాలు

వివిధ పోటీ పరీక్షల్లో జనరల్ స్టడీస్ 'లాజికల్ రీజనింగ్' కింద 'ప్రవచనాలు – తీర్మానాలు' అనే అంశంపై ప్రశ్నలు ఇస్తుంటారు. ఈ అంశంలో భాగంగా కొన్ని ప్రవచనాలు (ప్రకటనలు) వాటి కింద తీర్మానాలు ఇస్తారు. ప్రతి ప్రకటనలో రెండు లేదా అంతకంటే ఎక్కువ పదాల మధ్య నిర్దిష్ట సంబంధాన్ని పేర్కొంటారు.

✪ అభ్యర్థి మొదట ప్రవచనాలను అర్థం చేసుకుని, దానికి అనుగుణంగా తీర్మానాలను అనుసరించేలా వెన్ చిత్రాలను నిర్మించాలి. ఒకవేళ మొదటి తీర్మానం మాత్రమే అనుసరిస్తే సమాధానం (A) గా, రెండో తీర్మానాన్ని మాత్రమే అనుసరిస్తే సమాధానం (B) గా, రెండూ అనుసరిస్తే సమాధానం (C) గా రెండూ అనుసరించకపోతే సమాధానం (D) గా గుర్తించాలి. అయితే కొన్నిసార్లు ప్రశ్న పత్రంలో ఈ చాయిస్‌లను మార్చి ఇచ్చే అవకాశం ఉంది.

### మాదిరి సమస్యలు

1. **ప్రకటనలు:** కొందరు ఆటగాళ్లు గాయకులు.

అందరు గాయకులు పొడవైనవారు.

**తీర్మానాలు:** I) కొందరు ఆటగాళ్లు పొడవైనవారు.

II) అందరు ఆటగాళ్లు పొడవైనవారు.

A) I మాత్రమే అనుసరిస్తుంది B) II మాత్రమే అనుసరిస్తుంది

C) I, II అనుసరిస్తాయి D) I, II అనుసరించవు.

**వివరణ:** ఇచ్చిన ప్రవచనాల ఆధారంగా వెన్ చిత్రాన్ని నిర్మించగా,




పై చిత్రం ఆధారంగా I వ తీర్మానం కొందరు ఆటగాళ్లు పొడవైనవారు సరైన సమాధానం.

**జవాబు:** A

2. **ప్రకటనలు:** కొన్ని కుక్కలు పిల్లులు.

అన్ని పిల్లులు పందులు.

**తీర్మానాలు:** I) కొన్ని పిల్లులు కుక్కలు.

II) కొన్ని కుక్కలు పందులు.

A) I మాత్రమే అనుసరిస్తుంది B) II మాత్రమే అనుసరిస్తుంది.

C) I, II అనుసరిస్తాయి. D) I, II అనుసరించవు.

**వివరణ:** ఇచ్చిన ప్రవచనాల ఆధారంగా వెన్ చిత్రాన్ని నిర్మించగా,






R-17-9-17

పై చిత్రం ఆధారంగా, (I) కొన్ని పిల్లులు కుక్కలు, (II) కొన్ని కుక్కలు పందులు అవుతాయి.

కాబట్టి తీర్మానాలు (I), (II) రెండూ సరైనవి.

**జవాబు:** C

**3.** **ప్రకటనలు:** అందరు విద్యార్థులు విహారయాత్రలను ఇష్టపడతారు.

కొందరు విద్యార్థులు ఉన్నత చదువులకు సిద్ధపడతారు.

**తీర్మానాలు:** I) ఉన్నత చదువుల కోసం సిద్ధపడే విద్యార్థుల్లో కొందరు విహారయాత్రలను ఇష్టపడతారు.

II) ఉన్నత చదువులకు సిద్ధపడని కొందరు విద్యార్థులు విహారయాత్రలను ఇష్టపడతారు.

**వివరణ:** ఇచ్చిన ప్రకటనలను చిత్రీకరించగా,




S – విద్యార్థులు

E – విహారయాత్రలను ఇష్టపడేవారు

HE – ఉన్నత చదువులకు సిద్ధపడేవారు.

పై చిత్రం ఆధారంగా, తీర్మానాలు I, II రెండూ సరైనవి.

**జవాబు:** C

**4.** **ప్రకటనలు:** కొన్ని తాళం చెవులు తాళాలు, కొన్ని తాళాలు సంఖ్యలు.

అన్ని సంఖ్యలు అక్షరాలు, అన్ని అక్షరాలు పదాలు.

**తీర్మానాలు:** I) కొన్ని పదాలు సంఖ్యలు.

II) కొన్ని తాళాలు అక్షరాలు.

**వివరణ:** ఇచ్చిన ప్రకటనలను చిత్రీకరించగా,




పై చిత్రం ఆధారంగా, తీర్మానాలు (I), (II) సరైనవి.

**జవాబు:** C

**5.** **ప్రకటనలు:** ఏ గృహం అపార్ట్‌మెంట్ కాదు.

కొన్ని అపార్ట్‌మెంట్‌లు బంగ్లాలు.

**తీర్మానాలు:** I) ఏ ఇల్లూ బంగ్లా కాదు.

II) అన్ని బంగ్లాలు గృహాలు.

వివరణ: పై ప్రకటనలను చిత్రీకరించగా,




పై చిత్రం ఆధారంగా, తీర్మానాలు I, II రెండూ సరైనవి కావు.

జవాబు: D

6. ప్రకటనలు: అందరు రచయితలు లాయర్లు.

చదివేవారందరూ లాయర్లు.

తీర్మానాలు: I. కొంతమంది లాయర్లు చదివేవారు.

II. కొంతమంది చదివేవారు రచయితలు.

వివరణ: ఇచ్చిన ప్రకటనలను చిత్రీకరించగా,




పై చిత్రం ఆధారంగా ప్రకటన I మాత్రమే సరైంది.

జవాబు: A

రచయిత: జె.వి.ఎస్. రావు

# రీజనింగ్ అండ్ మెంటల్ ఎబిలిటీ

## ప్రవచనాలు – తీర్మానాలు

**'ప్రవచనాలు – తీర్మానాలు' ప్రశ్నల్లో కొన్ని ప్రకటనలు, వాటి కింద కొన్ని తీర్మానాలు ఇస్తారు. ప్రతి ప్రకటనలో రెండు లేదా అంతకంటే ఎక్కువ పదాల మధ్య నిర్ణీత సంబంధం ఉంటుంది. వాటి ఆధారంగా తీర్మానాలను కనుక్కోవాలి. ఈ అంశం నుంచి వచ్చే ప్రశ్నలను 'వెన్ చిత్ర' పద్ధతి ద్వారా సాధించవచ్చు.**

ముఖ్యాంశాలు:

**వెన్ చిత్ర పద్ధతి:** ఈ పద్ధతిలో రెండు దశలు ఉంటాయి.

**దశ – 1:** ఇచ్చిన ప్రకటనల ఆధారంగా సాధ్యమైనన్ని వెన్ చిత్రాలు గీయాలి.

**దశ – 2:** గీసిన చిత్రాల నుంచి సంబంధిత తీర్మానాలను రాబట్టాలి.

★ రెండు లేదా అంత కంటే ఎక్కువ అర్థాన్నిచ్చే వెన్ చిత్రాల గురించి తెలుసుకుందాం..

| ప్రకటనలు | సంబంధిత వెన్ చిత్రాలు |
|---|---|
| **1.** అన్ని S లు P లు |  |
| **2.** ఏ S కూడా P కాదు |  |
| **3.** కొన్ని S లు P లు |  |
| |  |
| |  |
| **4.** కొన్ని S లు P లు కాదు |  |
| |  |

పైన ఇచ్చిన పట్టికలోని ప్రామాణిక వెన్ చిత్రాలు, ప్రకటనల ఆధారంగా అన్ని చిత్రాలను కలిపి సాధ్యమైనన్ని వెన్ చిత్రాలను గీసి, సరైన తీర్మానాలను గుర్తించాలి.



www.eenadupratibha.net
www.eenadupratibha.net

## మాదిరి ప్రశ్నలు

కింది ప్రశ్నల్లో రెండు ప్రకటనలు, రెండు తీర్మానాలు ఉన్నాయి. వాటికి కింద సూచించిన విధంగా జవాబులు గుర్తించండి.

ఎ) తీర్మానం I మాత్రమే సరైంది.

బి) తీర్మానం II మాత్రమే సరైంది.

సి) తీర్మానం I, II రెండూ సరైనవి.

డి) రెండు తీర్మానాలు సరికావు.

**1.** **ప్రకటనలు:** కొన్ని కుక్కలు బల్లులు.

కొన్ని బల్లులు పిల్లులు.

**తీర్మానాలు:** I) కొన్ని కుక్కలు పిల్లులు.

II) కొన్ని పిల్లులు కుక్కలు.

**వివరణ:** ఇచ్చిన ప్రకటనల ఆధారంగా వెన్ చిత్రాలు గీస్తే..




పై చిత్రం నుంచి ఏ తీర్మానం సరైంది కాదు.

***జవాబు:* డి**

**2.** **ప్రకటనలు:** కొన్ని కాకులు చిరుతలు.

కొన్ని నక్కలు కాకులు కాదు.

**తీర్మానాలు:** I) కొన్ని చిరుతలు నక్కలు.

II) కొన్ని చిరుతలు నక్కలు కాదు.

**వివరణ:** దత్తాంశం ఆధారంగా వెన్ చిత్రాలు గీస్తే

**(i)**




**(లేదా)** **(ii)**




**(లేదా)**

**(iii)**




పై చిత్రాల ఆధారంగా తీర్మానం II సరైంది.

***జవాబు:* బి**

www.eenadupratibha.net

**3.** **ప్రకటనలు:** అందరు స్త్రీలు పట్టభద్రులు.

అందరు పట్టభద్రులు డాక్టర్లు.

**తీర్మానాలు:** I) కొందరు డాక్టర్లు స్త్రీలు.

II) కొందరు పట్టభద్రులు స్త్రీలు.

**వివరణ:**




**లేదా**




పై చిత్రాల ఆధారంగా ఏ తీర్మానం సరిగా లేదు. ఎందుకంటే స్త్రీలందరూ పట్టభద్రులైతే కొందరు పట్టభద్రులు మాత్రమే స్త్రీలు అవుతారు. పట్టభద్రులందరూ స్త్రీలు కారు, కొందరు డాక్టర్లు స్త్రీలు కావొచ్చు లేదా కాకపోవచ్చు.

***జవాబు:* డి**

**4.** **ప్రకటనలు:** అన్ని బ్లాక్ బోర్డులు మ్యాప్‌లు.

ఏ ఒక్క మ్యాప్ కూడా పుస్తకం కాదు.

**తీర్మానాలు:** I) బ్లాక్ బోర్డు పుస్తకం కాదు.

II) కొన్ని పుస్తకాలు మ్యాప్‌లు.

**వివరణ:** ఇచ్చిన ప్రకటనల ఆధారంగా వెన్ చిత్రాన్ని నిర్మిస్తే,




పై చిత్రం నుంచి తీర్మానం I సరైంది.

***జవాబు:* ఎ**

**5.** **ప్రకటనలు:** అన్ని బ్యాగులు పర్సులు.

అన్ని పర్సులు పాకెట్‌లు.

**తీర్మానాలు:** I) కొన్ని పాకెట్‌లు పర్సులు.

II) కొన్ని పాకెట్‌లు బ్యాగ్‌లు.

**వివరణ:** ఇచ్చిన ప్రకటనల ఆధారంగా వెన్ చిత్రాలు గీస్తే..




పై చిత్రం నుంచి తీర్మానం I, II రెండూ ఇచ్చిన ప్రకటనలను అనుసరిస్తున్నాయి.

***జవాబు:* సి**

www.eenadupratibha.net

**6.** **ప్రకటనలు:** కొన్ని పక్షులు మేఘాలు.

గుర్రం ఒక పక్షి.

**తీర్మానాలు:** I) కొన్ని మేఘాలు పక్షులు.

II) గుర్రం పక్షి కాదు.

**వివరణ:** ఇచ్చిన ప్రకటనల ఆధారంగా వెన్ చిత్రాన్ని నిర్మిస్తే,




(i)

**లేదా**




(ii)

పై చిత్రాల నుంచి తీర్మానం I మాత్రమే అనుసరిస్తుంది.

*జవాబు:* ఎ

**7.** **ప్రకటనలు:** అన్ని పెన్నులు పెన్సిళ్లు.

ఏ పెన్సిలూ కప్పు కాదు.

**తీర్మానాలు:** I) అన్ని కప్పులూ పెన్సిళ్లు.

II) కొన్ని కప్పులు పెన్సిళ్లు.

**వివరణ:** ప్రకటనల ఆధారంగా వెన్ చిత్రాలు నిర్మిస్తే




పై వెన్ చిత్రం ఆధారంగా I, II తీర్మానాలు రెండూ అనుసరించవు.

*జవాబు:* డి

**8.** **ప్రకటనలు:** కొన్ని కుక్కలు పిల్లులు.

అన్ని పిల్లులు పందులు.

**తీర్మానాలు:** I) కొన్ని పిల్లులు కుక్కలు.

II) కొన్ని కుక్కలు పందులు.

**వివరణ:** దత్తాంశం ఆధారంగా వెన్ చిత్రాలు గీస్తే




పై వెన్ చిత్రం నుంచి తీర్మానాలు I, II రెండూ సరైనవి.

*జవాబు:* సి

www.eenadupratibha.net

**9.** **ప్రకటనలు:** కొంతమంది ఆటగాళ్లు గాయకులు.

అందరు గాయకులు పొడవైనవారు.

**తీర్మానాలు:** I) కొంతమంది ఆటగాళ్లు పొడవైనవారు.

II) అందరు ఆటగాళ్లు పొడవైనవారు.

**వివరణ:** ఇచ్చిన ప్రకటనల నుంచి వెన్ చిత్రాన్ని రూపొందిస్తే




పై వెన్ చిత్రం నుంచి తీర్మానం I సరైంది.

*జవాబు:* ఎ

**10.** **ప్రకటనలు:** కొన్ని తాళం చెవులు తాళాలు, కొన్ని తాళాలు సంఖ్యలు.

అన్ని సంఖ్యలు అక్షరాలు, అన్ని అక్షరాలు పదాలు.

**తీర్మానాలు:** I) కొన్ని పదాలు సంఖ్యలు.

II) కొన్ని తాళాలు అక్షరాలు.

**వివరణ:** ఇచ్చిన ప్రకటనల ఆధారంగా వెన్ చిత్రాన్ని నిర్మిస్తే




పై వెన్ చిత్రం నుంచి తీర్మానాలు I, II రెండూ అనుసరిస్తాయి.

*జవాబు:* సి

**11.** **ప్రకటనలు:** అందరు రచయితలు న్యాయవాదులు.

కొందరు పాఠకులు న్యాయవాదులు.

**తీర్మానాలు:** I) కొందరు లాయర్లు పాఠకులు.

II) కొందరు పాఠకులు రచయితలు.

**వివరణ:** ఇచ్చిన ప్రకటనల ఆధారంగా వెన్ చిత్రాన్ని నిర్మిస్తే




పై వెన్ చిత్రం నుంచి తీర్మానం I మాత్రమే అనుసరిస్తుంది.

*జవాబు:* ఎ

www.eenadupratibha.net

www.eenadupratibha.net

**12.** ప్రకటనలు: కొన్ని పాఠశాలలు కర్మాగారాలు.

అన్ని కర్మాగారాలు దుకాణాలు.

**తీర్మానాలు:** I) అన్ని దుకాణాలు కర్మాగారాలు.

II) కొన్ని షాపులు పాఠశాలలు.

వివరణ:




పై వెన్ చిత్రం నుంచి తీర్మానం II సరైంది.

*జవాబు: బి*

**13.** ప్రకటనలు: ఏ ఇల్లూ అపార్టుమెంట్ కాదు.

కొన్ని అపార్టుమెంట్లు భవనాలు.

**తీర్మానాలు:** I) ఏ ఇల్లూ భవనం కాదు.

II) అన్ని భవనాలు ఇళ్లు అయ్యే అవకాశం ఉంది.

వివరణ:




పై వెన్ చిత్రాల నుంచి తీర్మానాలు I, II రెండూ అనుసరించవు.

*జవాబు: డి*

www.eenadupratibha.net

www.eenadupratibha.net

**14.** **ప్రకటనలు:** ఏ నెలా సంవత్సరం కాదు.

ఏ సంవత్సరం సెకను కాదు.

**తీర్మానాలు:** I) అన్ని నెలలూ సెకన్లు.

II) ఏ సెకనూ నెల కాదు.

**వివరణ:** పై ప్రకటనల ఆధారంగా వెన్ చిత్రాన్ని నిర్మిస్తే




పై వెన్ చిత్రం నుంచి తీర్మానాలు I, II రెండూ అనుసరించవు.

***జవాబు: డి***

**రచయిత: జె.వి.ఎస్. రావు**

www.eenadupratibha.net
www.eenadupratibha.net

www.eenadupratibha.net